# మనం

కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు

సోమవారం | 3 | ఆగస్టు | 2026 | పేజీలు: 10




2 లో

## కళా వైభవానికి ప్రతీక బళ్లారి రాఘవ

తెలుగు నాటక రంగంలో ఆయన సేవలు చిరస్మరణీయం

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



## మిద్దె తోటలతో ఆరోగ్యం

పి.మీరాహుస్సేన్ ఖాన్

# మహాభాగ్యం..

2 లో

మిద్దె తోటలతో పచ్చని ప్రగతి.. ఆరోగ్యకర భవిష్యత్

హరిత సమాజ నిర్మాణానికి సీటీజీ కృషి భేష్

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



-విజయవాడ, మనంబ్యూరో



6 లో

## పి.జి.ఆర్.ఎస్ టోల్ ఫ్రీ నంబర్ 1100

టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి

ఆర్జీల వివరాలు తెలుసుకోవచ్చు

కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ

## పీజీఆర్ఎస్ పై స్పందనకు ప్రత్యేక క్యూఆర్ కోడ్



2 లో

3న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ..

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

మీకోసం నిర్వహిస్తాం

జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



10 లో

# అమరావతి డ్రైవింగ్ స్కూల్ ఓనర్స్ అసోసియేషన్ సమావేశం




- నూతన కార్యవర్గం ఏర్పాటు
- రాష్ట్రంలో ఉన్న హెవీ డ్రైవింగ్ స్కూల్ యాజమాన్యాల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

గుంటూరు, ఆగష్టు 2,(మనం న్యూస్)॥ దేశ,రాష్ట్రవ్యాప్తంగా మోటారు రంగానికి డ్రైవర్లను అందిస్తున్న ప్రైవేటు హెవీ మోటారు డ్రైవింగ్ స్కూల్స్ యాజమాన్యాలు అనేక సమస్యలతో కొట్టు మిట్టాడుతున్నాయని,వాటి పరిష్కారానికి ప్రభుత్వం తక్షమే కృషి చేయాలని అమరావతి డ్రైవింగ్ స్కూల్ ఓనర్స్ అసోసియేషన్' ప్రతినిధులు డిమాండ్ చేశారు. గుంటూరు కేంద్రంగా ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వున్న హెవీ డ్రైవింగ్ స్కూల్స్ యజమానులు అందరూ కలిసి ' అమరావతి డ్రైవింగ్ స్కూల్ ఓనర్స్ అసోసియేషన్' పేరుతో నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కి ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ, ట్రెజరర్ మరికొంతమంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి ఎవరి మీద ఆధారపడకుండా స్వయంఉపాధి తో డ్రైవింగ్ స్కూల్స్ నిర్వహిస్తూ ఎంతోమందికి శిక్షణ ఇస్తూ , మంచి డ్రైవర్స్ నీ ఈ రవాణారంగానికి అందిస్తూ ఎంతో సేవ చేస్తున్న మాకు ఈ మధ్యకాలంలో ప్రభుత్వం నుండి సరైన సహాయ సహకారాలు అందడం లేదని, అలాగే ఈ రంగంలోకి కార్పొరేట్ సంస్థలు రావడం వలన మేము పడే ఇబ్బందులను ప్రభుత్వం కి తెలియజేసుకోవాలని ఈ అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది అని మాట్లాడటం జరిగింది. ఇంకొన్ని రోజులలో కొత్తగా ఎన్నికైన సభ్యులు రవాణాశాఖ అధికారులను కలవాలని తీర్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డ్రైవింగ్ స్కూల్ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.



# కళా వైభవానికి ప్రతీక బళ్లారి రాఘవ



- తెలుగు నాటక రంగంలో ఆయన సేవలు చిరస్మరణీయం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,ఆగస్టు 02,(మనం న్యూస్)॥ తెలుగు నాటక రంగానికి విశిష్ట సేవలందించిన మహానటుడు బళ్లారి రాఘవ కళా వైభవానికి ప్రతీక అని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు.బళ్లారి రాఘవ జయంతి సందర్భంగా ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు నాటక రంగ అభివృద్ధికి బళ్లారి రాఘవ అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. నటనకు నూతన ఒరవడిని తీసుకువచ్చిన మహానటుడిగా, కళను సామాజిక చైతన్యానికి సాధనంగా మలిచిన మహోన్నత వ్యక్తిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆయన నటించిన అనేక నాటకాలు ప్రేక్షకులను ఆలోచింపజేసే విధంగా ఉండేవని.. వినోదంతో పాటు సమాజానికి మంచి సందేశాలను అందించడంలో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారన్నారు.కళను సమాజ మార్పునకు ఒక శక్తివంతమైన సాధనంగా భావించిన బళ్లారి రాఘవ.. తన జీవితాంతం నాటక కళాభివృద్ధి కోసం అంకితభావంతో కృషి చేశారన్నారు. బళ్లారి రాఘవ ఆశయాలు, కళా వారసత్వం నేటి కళాకారులకు, భావి తరాలకు స్ఫూర్తిదాయకమని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

# మిద్దె తోటలతో ఆరోగ్య మహాభాగ్యం..

- మిద్దె తోటలతో పచ్చని ప్రగతి.. ఆరోగ్యకర భవిష్యత్
- హరిత సమాజ నిర్మాణానికి సిటీజీ కృషి భేష్
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ,ఆగస్టు,02,( మనం ప్రతినిధి)॥ మిద్దె తోటలతో ఆరోగ్యకర హరిత సమాజ నిర్మాణం సాధ్య పడుతుందని.. ప్రతి కుటుంబం తమ ఇంటి మిద్దెపై కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల మొక్కలను పెంచే అలవాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. మిద్దె తోటలు కుటుంబానికి తాజా, సురక్షితమైన పోషకాహారం అందించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్స్ (సీటీజీ)- విజయవాడ ఐదవ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి 450 మందికి పైగా సభ్యులు, గార్డెనింగ్ ఔత్సాహికులు, పర్యావరణ ప్రేమికులు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్స్ చేపడుతున్న హరిత కార్యక్రమాలను అభినందించారు. ప్రతి ఇంట్లో మిద్దె తోటలు ఏర్పాటు చేసుకుని సేంద్రీయ కూరగాయలను పండించడం ద్వారా కుటుంబాలకు ఆరోగ్యకరమైన ఆహారం అందుతుందని, పిల్లల్లో చిన్నప్పటి నుంచే మొక్కల పెంపకంపై ఆసక్తి పెంపొందించడం ద్వారా ప్రకృతి పట్ల బాధ్యతతో కూడిన భావనతో పాటు ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాటలు వేయవచ్చని పేర్కొన్నారు. హరిత సమాజ నిర్మాణానికి సీటీజీ చేస్తున్న కృషి ప్రశంసనీయమైనదని పేర్కొన్నారు.వేదికపై వ్యర్థ వస్తువులతో రూపొందించిన ఆకర్షణీయమైన కళాకృతులను పరిశీలించిన కలెక్టర్ వాటిని రూపొందించిన హసీనాను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలలు, కళాశాలల్లో ఇటువంటి రీసైక్లింగ్ ఆధారిత సృజనాత్మక పోటీలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, పర్యావరణ స్పృహ, కళాత్మక నైపుణ్యాలను ప్రోత్సహించాలని సూచించారు.s ార్యక్రమంలో భాగంగా వయోవృద్ధ గార్డెనర్లు, సీటీజీ సభ్యులు బలిజేపల్లి వేణుగోపాలరావు, వరలక్ష్మి దంపతులు, పగడాల సుభాష్ బాబు, ముత్యాల ఈశ్వరి దంపతులు, అబ్బూరి వెంకటేశ్వరరావు, విజయలక్ష్మి దంపతులు, యువ గార్డెనర్ కె. శ్రీనివాస్ తదితరులను సత్కరించారు.కార్యక్రమంలో సీటీజీ అడ్మిన్లు పీవీడీ నాగేశ్వరరావు, షేక్ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ పై స్పందనకు ప్రత్యేక క్యూఆర్ కోడ్



- 3న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ..
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ, ఆగస్టు,02,(మనం న్యూస్)॥ ఈ నెల 3వ తేదీ సోమవారం కలెక్టరేట్లో ప్రజా స్నేహపూర్వక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం ... పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని.. అదే విధంగా అర్జీదారులు తమ స్పందన తెలియజేసేందుకు ప్రత్యేక క్యూఆర్ కోడ్ను అందుబాటులో ఉంచినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు పీజీఆర్ఎస్ సేవలు పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్ ద్వారా క్యూఆర్ కోడ్ను స్కాన్ చేసి అ భిప్రాయలు తెలియజేయవచ్చని పేర్కొన్నారు. ప్రజా స్నేహపూర్వక పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంతో పాటు డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను ఞ్ఞజొట్రఝ.ఞజొౌ.జీ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని .. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ సూచించారు.

# రఘురాం నగర్లో మహిళలు, విద్యార్థినులకు అవగాహన సదస్సు



గుంటూరు ఆగస్టు 2 (మనం న్యూస్ ప్రతినిధి)॥ గుంటూరు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, గుంటూరు వెస్ట్ డివిజన్ ఎస్ డి పి ఓ బెల్లం శ్రీనివాసరావు పర్యవేక్షణలో, నగరంపాలెం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మునిపల్లి రాజేష్ అధ్యక్షతన, నగరంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని రఘురాం నగర్ ప్రాంతంలో మహిళలు మరియు విద్యార్థినుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి స్థానిక మహిళలు, యువతులు, విద్యార్థినులు, కాలనీవాసులు అధిక సంఖ్యలో హాజరై ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మునిపల్లి రాజేష్ మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో మహిళలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న నేరాలు, సైబర్ నేరాలు, సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న మోసాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలాగే మహిళలు సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్బుక్ , ఇన్స్టాగ్రామ్, టెలిగ్రామ్ ,తదితర యాప్లను ఉపయోగించే సమయంలో తమ వ్యక్తిగత సమాచారం, ఫోటోలు, ఓటిపి లు, బ్యాంకు వివరాలు,పాస్వర్డ్ ఇతరులతో పంచుకోరాదని సూచించారు.తెలియని వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్,లింకులు,ఉద్యోగాలు, లాటరీలు,పెట్టుబడులు, బహుమతుల పేరుతో వచ్చే సందేశాలను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. అదేవిధంగా సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 సైబర్ హెల్ప్లైన్ కు ఫోన్ చేయాలని లేదా. ఛ్ఛిఠ్బ్ఛటౌజీఝ్మ.జౌఠి.జీ వెబ్సైట్లో వెంటనే ఫిర్యాదు నమోదు చేయాలని వివరించారు .ప్రతి కుటుంబం తమ పిల్లలకు మొబైల్ ఫోన్ వినియోగం, సోషల్ మీడియా వినియోగంపై అవగాహన కల్పించాలని, తల్లిదండ్రులు పిల్లల ఆన్లైన్ కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులు, చట్టవ్యతిరేక కార్యకలాపాలు లేదా నేరాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే నగరంపాలెం పోలీస్ స్టేషన్కు తెలియజేయాలని కోరారు. కార్యక్రమం అనంతరం మహిళలు తమ సమస్యలను పోలీసు అధికారులకు వివరించగా,వాటిపై తగిన సూచనలు,సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో నగరంపాలెం పోలీస్ స్టేషన్కు చెందిన అధికారులు, సిబ్బంది, స్థానిక పెద్దలు,కాలనీ ప్రతినిధులు, మహిళలు,విద్యార్థినులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.








# రాష్ట్రంలో నిరుద్యోగుల జేఏసీ ఏర్పాటు

**డీఎస్సీ అభ్యర్థులు, పోలీసు ఉద్యోగార్థుల సమావేశం**

**డీఎస్సీలో నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం చేయాలి**

**10 వేల పోలీసు ఉద్యోగాలు భర్తీ చేయాలి**

**లేకుంటే జంతర్ మంతర్ తరహా ఉద్యమానికి సిద్ధమని హెచ్చరిక**

**తాడేపల్లిలో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన నిరుద్యోగ జేఏసీ నాయకులు (డీఎస్సీ, పోలీసు ఉద్యోగాల అభ్యర్థులు)**

**తాడేపల్లి,ఆగస్టు,02,(మనం న్యూస్ ప్రతినిధి):** డీఎస్సీ అక్రమాలు, కేవలం 2500 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పెట్టడం ద్వారా రాష్ట్రంలో తమను నిండాముంచిన కూటమి ప్రభుత్వంపై పోరాటం కోసం నిరుద్యోగులు ఒక్కటయ్యారు. తమ సమస్యల సాధనపై చర్చించేందుకు గుంటూరు జిల్లా తాడేపల్లిలో సమావేశమయ్యారు. డీఎస్సీ అక్రమాల వల్ల నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం చేయాలని, 10 వేల కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాలు భర్తీ చేయాలని, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని, ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ భృతిని బకాయిలతో పాటు విడుదల చేయాలని జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## ఎంబేటి రామచంద్ర, నిరుద్యోగ జేఏసీ కన్వీనర్

రాష్ట్రంలో నలుమూలలల నుంచి వచ్చిన డీఎస్సీ అభ్యర్థులతో సమావేశం ఏర్పాటు చేసుకున్నాం. నిరుద్యోగుల ఆవేదనపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఓ జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేశాం. డీఎస్సీ అక్రమాలు అందరికీ తెలుసు. నారా లోకేష్ బహిరంగ చర్చకు రెడీ అని సవాల్ విసిరారు. మేం కూడా అదే సవాల్ విసురుతున్నాం. మీ సవాల్ ఎదుర్కొనేందుకు మేం కూడా రెడీగా ఉన్నాం. ప్లేస్ మీరు చెప్పినా సరే, లేక మిమ్మల్ని చెప్పమన్నా సరే. మీరు చేసిన తప్పులవల్ల, తప్పుల తడక జీవో వల్ల నష్టపోయిన వారందరం సిద్దంగా ఉన్నాం. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఓ సూచన చేస్తున్నాం. ఇప్పటికైనా మీ పంతాలు, పట్టింపులు పక్కనబెట్టి డీఎస్సీలో జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణకు ఆదేశించండి. లేకపోతే జేఏసీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపట్టేందుకు సిద్దంగా ఉంది. రాష్ట్రంలో యువత ప్రభుత్వం మీద తీవ్ర ఆగ్రహంగా ఉంది. కాబట్టి తక్షణం డీఎస్సీపై సీబీఐ దర్యాప్తు చేయించాలి. ప్రతీ నిరుద్యోగికీ 3 వేల భృతి ఇస్తామన్నారు. మీ సచివాలయ సిబ్బంది చేసిన స్కిల్ సర్వేలోనే కోటీ 50 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని తేలింది.. వారందరికీ మీరు నిరుద్యోగ భృతి ఎప్పుడు ఇవ్వబోతున్నారో చెప్పాలి. మీరు అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ ఇప్పటివరకూ నిరుద్యోగ భృతి ఇవ్వాల్సిందే. అలాగే ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి. అన్ని రాజకీయ పార్టీలతో పాటు యువజన, విద్యార్థి సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టబోతున్నాం. పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల విషయంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంది. గతంలో వేల కొద్దీ ఖాళీలున్నాయి, భర్తీ చేయాలని చెప్పి, మీరు అధికారంలోకి వచ్చాక 2 వేల ఖాళీలు మాత్రమే ప్రకటించారు. గత ప్రభుత్వంలోనే 6 వేల ఉద్యోగాలు భర్తీ చేయాలని గుర్తించారు. ఇప్పుడు వాటిని కూడా భర్తీ చేయడం లేదు. తక్షణం కానిస్టేబుల్ తో పాటు ఎస్సై పోస్టుల్ని కూడా భర్తీ చేయకపోతే భారీ ఉద్యమం తప్పదని హెచ్చరిస్తున్నాం.

## రామశేఖర్, నిరుద్యోగ జేఏసీ సభ్యుడు



ప్రస్తుతం డీఎస్సీలో నష్టపోయిన వారంతా కలిసి జేఏసీగా ఏర్పడ్డాం. విద్య అందరికీ ఉచితంగా అందాలి. రాష్ట్రంలో ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా తుంగలోకి తొక్కేందుకు ప్రయత్నిస్తున్నాం. ఫీజు రీయింబర్స్ మెంట్ పేద విద్యార్థులకు తప్పనిసరి. దివంగత నేత రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం వల్ల ఎంతో మంది పేద విద్యార్థులు బాగుపడ్డారు. కానీ ఇప్పుడు ప్రభుత్వం ఫీజులు చెల్లించకోవడం వల్ల విద్యార్థులకు కాలేజీలు సర్టిఫికెట్లు ఇవ్వట్లేదు. స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం, టోఫెల్ ప్రవేశపెడతామంటే గత ప్రభుత్వాన్ని మీరు వ్యతిరేకించారు. దీని వల్ల పేద విద్యార్థులు ఇంగ్లీష్ మీడియానికి దూరమవుతున్నారు. డీఎస్సీలో ఎన్నో అక్రమాలు జరిగాయి. నోటిఫికేషన్ విడుదల చేసిన దగ్గర నుంచీ పోస్టుల భర్తీ వరకూ చాలా అక్రమాలు ఇందులో ఉన్నాయి. జీవో నంబర్ 4, జీవో నంబర్ 47 తెచ్చి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వం.. ఆ తర్వాత వివాదం అవుతుందని తెలిసి, ఈసారి మాత్రం ఇది చెల్లుతుంది, భవిష్యత్తులో భర్తీ చేసే ఉద్యోగాలకు చెల్లదంటూ మరో జీవో ఇచ్చింది. వన్ ఈస్ట్ వన్ విధానంలో కాల్ లెటర్ వచ్చిన వాళ్లంతా ఉద్యోగాలకు అర్హులే. కానీ కాల్ లెటర్లు పంపి, సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేశాక కూడా సెలెక్షన్ లిస్ట్ లో పేర్లు తీసేశారు. వీళ్లంతా అధికారుల చుట్టూ, లోకేష్ చుట్టూ తిరిగినా ఫలితం లేదు. అందుకే మేమంతా కలిసి జేఏసీగా ఏర్పాటయ్యాం. జిల్లా,మండల, రాష్ట్ర స్థాయిలో నిరసనలు చేపట్టేందుకు సిద్దంగా ఉన్నాం. అక్రమాలు జరిగాయని ప్రశ్నిస్తే జగన్మోహన్ రెడ్డిని చర్చకు రమ్మని లోకేష్ అడుగుతున్నారు. కానీ లోకేష్ గుర్తించాల్సింది ఈ చర్చ ఆయనకూ, మాకూ మాత్రమే. ఇందులో జగన్మోహన్ రెడ్డికి ఏం సంబంధం ? సమస్య మాది కాబట్టి మిమ్మల్ని పిలిస్తే ఎక్కడికైనా వచ్చేందుకు సిద్దంగా ఉన్నాం.

## సంతోష్ పార్వతి, డీఎస్సీ అభ్యర్థి



ఈసారి డీఎస్సీలో ఓ అభ్యర్థి తాను బ్లైండ్ కాకపోయినా ఉన్నట్లు చూపించి ఫేక్ సర్టిఫికెట్ సమర్పించడం వల్లే నా ఉద్యోగం పోయింది. సదరు అభ్యర్థి లో విజన్ పేరుతో సర్టిఫికెట్ తెచ్చుకున్నాడు. నేను అతనికి ఫోన్ చేస్తే అవును ఫేక్ సర్టిఫికెట్ తెచ్చుకున్నాను, ఏం చేస్తావో చేసుకో అంటున్నాడు. లోకేష్ ఇంటి వద్ద మేం బాధలు చెప్పుకునేందుకు ప్రయత్నిస్తే పోలీసుల సాయంతో తరిమేశారు. ఇప్పటికే సచివాలయాల చుట్టూ తిరిగినా పొమ్మన్నారు. ఐఏఎస్ లతో మీడియా ముందు మాట్లాడిస్తున్న లోకేష్.. తాను మాత్రం ఎందుకు మాట్లాడరు?, మీడియా ముందుకు వస్తే పెయిడ్ ఆర్టిస్టులు అంటున్నాడు. ఇదిగో నా వెరిఫికేషన్ కాల్ లెటర్. వన్ ఈస్ట్ వన్ లో వస్తే ఉద్యోగం వచ్చినట్లేనా అని ఐఏఎస్ లు ప్రశ్నిస్తున్నారు. గతంలో జరిగిన డీఎస్సీలో అలాగే ఉద్యోగాలు ఇచ్చారు. కానీ ఇప్పుడు మాత్రం ఇవ్వనంటున్నారు. వర్టికల్ రిజర్వేషన్ అమలు తీరు లోపభూయిష్టంగా ఉంది. సిఎంచంద్రబాబు గారూ.. మీ అబ్బాయి విద్యాశాఖ మంత్రిగా ఉన్నారు. మాతో చర్చకు ఆయన్ను చర్చకు పంపండి. మాకు న్యాయం చేయండి. వన్ ఈస్ట్ వన్ లో 267 మంది మాత్రమే వెరిఫికేషన్ కు వచ్చాం. కాబట్టి మా అందరికీ ఉద్యోగాలు ఇప్పించండి. మీరు స్పందించకపోతే మాత్రం జంతర్ మంతర్ కంటే డబుల్ స్థాయిలో మా పోరాటం ఉంటుంది.

## సాంబశివ రావు, నిరుద్యోగి

రాష్ట్రంలో పోలీసు ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులంతా కలిసి ఇక్కడికి వచ్చాం. 2022లో 6500 పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తే దాదాపు 5 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఇప్పుడు జాబ్ క్యాలెండర్ పేరుతో కేవలం 2500 ఉద్యోగాలు మాత్రమే ఇస్తున్నారు. ఈ లెక్కన చూస్తే 28 జిల్లాల్లో ప్రతీ జిల్లాకు 40 పోస్టులు కూడా రావు. అసెంబ్లీలో హోంమంత్రి రాష్ట్రంలో 20 వేల ఖాళీలున్నాయని చెప్పారు. కాబట్టి ఇప్పుడు ప్రకటించిన పోస్టులు మాకు ఏ విధంగానూ సరిపోవు. ఆరేళ్లుగా మేం కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్నాం. మా వయస్సు కూడా 40 ఏళ్లు దాటిపోతోంది. కనీసం 7-8 లక్షల మంది దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది, మాకు 2 వేల పోస్టులు ఏమాత్రం సరిపోవు. కాబట్టి వాటిని కనీసం 10 వేల పోస్టులకు పెంచి నోటిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాం.

## స్రవంతి, నిరుద్యోగి




జాబ్ క్యాలెండర్ లో పోలీసు కానిస్టేబుళ్లకు 2500 పోస్టులు ఇస్తామన్నారు. ఒక్కో కేటగిరీకి రెండు ఉద్యోగాలు కూడా వచ్చేలా లేవు. కొన్నేళ్లుగా మాకు ఎలాంటి ఉద్యోగాలు రావడం లేదు. మా తల్లితండ్రులు కూలినాలీ చేసి ఇంతవరకూ చదివించారు, కోచింగ్ లు ఇప్పిస్తున్నారు. వారు పడిన కష్టం మేం పడకూడదనే ఇదంతా చేశారు. అసెంబ్లీలో 20 వేల పోస్టులు ఖాళీ ఉన్నాయని చెప్పి, ఇప్పుడు 2500 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామంటున్నారు. ఇప్పటికే జిల్లాల్లో కలెక్టర్లతో పాటు ఇతర అధికారులకూ వినతి పత్రాలు ఇచ్చాం. మీరు ఇలాగే విద్యార్థుల్ని నిర్లక్ష్యం చేస్తే 10 వేల పోస్టులు రిలీజ్ చేసే వరకూ జంతర్ మంతర్ ను మించి పోరాటం చేసేందుకు సిద్దంగా ఉన్నాం.

## నవీన్, నిరుద్యోగి

గత ప్రభుత్వం 6100 కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేసేలా నోటిఫికేషన్ ఇచ్చింది. కానీ ఈ ప్రభుత్వం మాత్రం కేవలం 2500 పోస్టులకే నోటిఫికేషన్ ఇస్తోంది. రాష్ట్రంలో ఉన్న జిల్లాలు, కులాలు, ఇతర సమీకరణలు చూసుకుంటే ఈ ఉద్యోగాలు ఏమాత్రం సరిపోవు. ఇప్పటికే మేం రాష్ట్రంలో అధికారుల్ని, ప్రజా ప్రతినిధుల్ని కలిసి చేయని వినతి లేదు. కాబట్టి ఇప్పటికైనా 10 వేల పోస్టులు భర్తీ చేసేలా నోటిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాం. లేకపోతే ఢిల్లీ జంతర్ మంతర్ తరహాలో ఇక్కడా ఉద్యమానికి సిద్దంగా ఉన్నాం.




# ప్రజా ఆరోగ్యంపై లీ ఫౌండేషన్ ప్రత్యేక దృష్టి

**పాతవలస గ్రామంలో లీ ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం**

**కీళ్ల,ఎముకల పటిష్టతకు ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ**

**ఆరోగ్యంపై వ్యక్తిగత శ్రద్ధ చాలా ముఖ్యం**

**లీ ఫౌండేషన్ ట్రస్టీ ఆళ్ళ లీలారాణి**

**అనకాపల్లి, కె.కోటపాడు/ఆగష్టు,02,(మనం న్యూస్)**ః ఎముకలు,కీళ్ళు సంరక్షపై ప్రతి ఒక్కరు వ్యక్తిగత శ్రద్ధ తప్పనిసరిగా పెట్టాలని,ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు రోజు పోషకాహారం తీసుకొవడంపై దృష్టి పెట్టాలని,నిరంతరం నాణ్యమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకొవచ్చని లీ ఫౌండేషన్ ట్రస్టీ ఆళ్ళ లీలారాణి పిలుపునిచ్చాడు. అనకాపల్లి జిల్లా, కె.కోటపాడు మండల సమీపంలోని పాతవలస గ్రామంలో లీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామస్తుల కోసం ఉచిత ఎముకలు మరియు కీళ్ళ ఆరోగ్య మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామస్తులకు శరీర కొలతలు (ఆంత్రోపోమెట్రిక్ మెజర్మెంట్స్), నడుము మరియు జఘన కొలతలు (నడుము చుట్టుకొలత), చేతి పట్టు బలం (హ్యాండ్ గ్రిప్ స్ట్రెంత్), హిమోగ్లోబిన్, రాండమ్ బ్లడ్ షుగర్, శరీర ఉష్ణోగ్రత, రక్తపోటు (బిపి), శరీర నిర్మాణ పరీక్ష (బాడీ కాంపోజిషన్), ఎముక ఖనిజ సాంద్రత (బోన్ మినరల్ డెన్సిటీ) పరీక్షలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ మరియు న్యూట్రిషనిస్ట్ (పోషకాహార నిపుణులు) పరీక్షల నివేదికలను పరిశీలించి, వారి ఆరోగ్యం, ఆహార అలవాట్లను ఎలా మెరుగుపరుచుకోవాలో సలహాలు అందించారు. ఈ శిబిరం ద్వారా సుమారు 100 మందికి పైగా గ్రామస్తులు పరీక్షలు చేయించుకుని లబ్ధి పొందారు. ఈ సందర్భంగా లీ ఫౌండేషన్ ట్రస్టీ ఆళ్ళ లీలారాణి మాట్లాడుతూ లీ ఫౌండేషన్ అధ్వర్యంలో ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నామని,పలు చోట్ల ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు,పలు రకాల పరీక్షలు,మందులను ఉచితంగా అందజేస్తున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీ ఫౌండేషన్ పతినిధులు, క్యాంప్ కోఆర్డినేటర్లు సరోజిని మరియు జయలక్ష్మి, డాక్టర్ రావు బాబు, న్యూట్రిషనిస్టు లు మాధురి మరియు క్రాంతి, జి.ఎన్.ఎమ్ భాగ్యలత, హెచ్.ఆర్ యశోధ కృష్ణ, లీ టీమ్ సభ్యులు, పాతవలస గ్రామ యువత మరియు జామీ బుచ్చిరాజు , మతల ప్రసాద్ , రావాడ అప్పలనాయుడు , కూండ్రపు మురళి , గండి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.






















# అతా నిజామ్ బాబా సుఫీ దర్బార్‌లో
# నషా ముక్త్ యువ వికసిత్ భారత్

## మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
## తెనాలి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఏ. పవన్ కుమార్

**జంపని, ఆగస్టు 02,(మనం న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశవ్యాప్తంగా ప్రారంభించిన 'నషా ముక్త్ యువ వికసిత్ భారత్' జాతీయ అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సుఫీ పుణ్యక్షేత్రం అయినా అజ్మీర్ చిష్టి ఫౌండేషన్ వారి సహకరమ్ తో బాపట్ల జిల్లా జంపని గ్రామంలోని అతా నిజామ్ బాబా సుఫీ దర్బార్లో ఆదివారం ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దేశంలోని పలు ఆధ్యాత్మిక కేంద్రాలను ఈ కార్యక్రమంతో అనుసంధానం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యక్ష ప్రసంగాన్ని వీక్షించే ఏర్పాట్లు చేశారు. జంపనిలోని ఆధ్యాత్మిక క్షేత్రం అతా నిజామ్ బాబా సుఫీ దర్బార్లో సుఫీ అతా మొహమ్మద్ నిజాముద్దీన్ షా ఖాద్రీ (సుఫీ అతా నిజామ్ బాబా) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెనాలి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఏ. పవన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేడు సమాజంలో జరుగుతున్న అనేక నేరాలకు మాదకద్రవ్యాల వినియోగమే ప్రధాన కారణంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును ప్రతి ఒక్కరూ స్వీకరించి, మత్తు రహిత భారత నిర్మాణానికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. చిన్నారులను సెల్ఫోన్లకు బానిసలుగా మారకుండా చూడాలని, బాల్య దశ నుంచే వారికి మంచి విలువలు, క్రమశిక్షణ, నైతికతను అలవర్చే బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. సమాజంలో చైతన్యం తీసుకురావడానికి సుఫీ మార్గంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సుఫీ అతా నిజామ్ బాబా చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. సుఫీ అతా నిజామ్ బాబా మాట్లాడుతూ, తన ఆధ్యాత్మిక గురువుగారు స్ఫూర్తి ప్రదాత, మహామానవతా వాది హుజూర్ సుఫీ మొహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాద్రీ బాబా ఆశీస్సులతో ఆధ్యాత్మిక సేవ చేసే భాగ్యం కలిగిందన్నారు. సమాజంలో ఉన్న అనేక సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు సుఫీ దర్బార్ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. నాగపూర్లోని హజరత్ సయ్యద్ తాజుద్దీన్ బాబా ఔలియా రెహ్మతుల్లా ఆలై వారి ఉరుసు సందర్భంగా ప్రతి ఏడాది నిర్వహిస్తున్న నిరంతర అన్నదాన సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి బాపట్ల జిల్లాలోని జంపని సుఫీ దర్బార్ నుంచి నేరుగా 'నషా ముక్త్ యువ వికసిత్ భారత్' కార్యక్రమంలో భాగస్వాములు కావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ బాషా మాట్లాడుతూ, ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతదేశంలో మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తుకు ప్రమాదకరంగా మారిందన్నారు. ఈ సమస్యపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం 'నషా ముక్త్ యువ వికసిత్ భారత్' కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. చిన్న వయస్సు నుంచే పిల్లలను అన్ని రకాల మత్తు పదార్థాలకు దూరంగా ఉంచే బాధ్యత కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి తీసుకోవాలని పిలుపునిచ్చారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడడం, మత్తు రహిత సమాజ నిర్మాణమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు బాషా పండితులు నోరి నారాయణ మూర్తి, ప్రముఖ న్యాయవాదులు తాడిబోయిన శ్రీనివాస్,కారేటి వాసు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఇందుపల్లి రాజారామ్, ప్రముఖ వ్యాపార వేత్త కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం, మువ్వా సత్యనారాయణ, కే గంగాధర్ రావ్ , జూపని పాల్ ప్రసాద్, నాన్నపనేని రాంబాబు, టిడిపి జంపని గ్రామ అధ్యక్షులు షేక్ హనీఫ్, స్థానిక శ్రేయోభిలాషి డేవిడ్ గారు , స్థానిక పాఠశాల ల విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, వివిధ సామాజిక సంస్థల ప్రతినిధులు, మత పెద్దలు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.













# వైయస్సార్ సిపిరాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి ఘనంగా జన్మదిన వేడుకలు




**నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు**

**జగ్గయ్యపేట, ఆగస్టు 2: మనం న్యూస్:** జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నంబూరి రవికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన పార్టీ అభివృద్ధికి మరింత సేవలందించాలని ఆకాంక్షిస్తూ జన్మదినోత్సవాన్ని నేతలు కార్యకర్తలు మధ్య ఉత్సాహంగా నిర్వహించారు.

# సామినేని ఉదయభాను జన్మదినం సందర్భంగా సదాశివ బ్రహ్మేంద్ర ఆశ్రమ పండితుల వేదాశీర్వచనం

**సదాశివ బ్రహ్మేంద్ర ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ రామానంద సరస్వతి స్వామివారి ఆదేశాల మేరకు ప్రత్యేక వేద ఆశీర్వచనం**

**ఆశ్రమ ప్రతినిధి కర్లపాటి ఆధ్వర్యంలో వేద ఆశీర్వచనం చేసిన పండితులు**

**జగ్గయ్యపేట, ఆగస్టు 2: మనం న్యూస్:** మాజీ ప్రభుత్వ విప్, ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను జన్మదినాన్ని పురస్కరించుకుని వారి నివాసంలో వేద పండితులు, ఋత్వికులు వేదాశీర్వచనం అందజేశారు. చిలకల్లు సదాశివ బ్రహ్మేంద్ర ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ రామానంద సరస్వతి స్వామివారి ఆదేశాల మేరకు ఆశ్రమ వేద పాఠశాల విద్యార్థులు, ఋత్వికులు సామినేని ఉదయభాను దంపతులతో పాటు వారి కుమారుడు ప్రసాద్ బాబుకు మంత్రోచ్చారణల నడుమ మంగళాశాసనాలు, వేదాశీస్సులు అందజేశారు.ఈ సందర్భంగా ఆశ్రమ ప్రతినిధి కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ, స్వామివారి ఆశీస్సులను మీడియాకు తెలియజేశారు. స్వామివారి సందేశం ప్రకారం, సామినేని ఉదయభాను ప్రజాక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని, సమాజానికి మరింత సేవ చేసే అవకాశం కలగాలని, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖశాంతులు భగవంతుడు ప్రసాదించాలని స్వామివారు ఆశీర్వదించినట్లు తెలిపారు.ఈ వేదాశీర్వచన కార్యక్రమాన్ని చిలకల్లు రామానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఆశ్రమ ప్రతినిధి కర్లపాటి వెంకట శ్రీనివాసరావు సమన్వయంతో నిర్వహించారు. కార్యక్రమంలో మానేపల్లి నాగబ్రహ్మం, ఋత్వికులు తేజ, వేద పాఠశాల ప్రధానాచార్యులు, విద్యార్థులు, మస్తాన్ , భక్తులు పాల్గొన్నారు.



# శాకంబరిగా దర్శనమిచ్చిన శ్రీనాగ సత్యమ్మ అమ్మవారు

**జగ్గయ్యపేట ఆగస్టు 2 మనం న్యూస్:** జగ్గయ్యపేట పట్టణ సమీపంలోని వి.ఎస్.పి క్వార్టర్స్ ప్రాంగణ సమీపంలో గల శ్రీ నాగ సత్యమ్మ అమ్మవారి ఆషాడ మాస ఉత్సవాలలో భాగంగా ఆదివారం అమ్మవారి కి శాకాంబరి అలంకారాన్ని నిర్వహించారు. ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకాలు అనంతరం ఆలయ అర్చకులు టి.ఎల్.ఎన్ ఆచార్యులు, కృష్ణ భరద్వాజ్, సంపత్ జానకిరామ్ ల ఆధ్వర్యంలో అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు తో శాకంబరిగా అలంకరించారు. భక్తుల ద్రవ్య సహాయంతో అమ్మవారికి శాకంబరి అలంకారం నిర్వహించినట్టు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని నిర్వహించారు. వి ఎస్ పి జే ఎల్ ఎం ఇన్చార్జ్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.



# అభిమానుల ఆనందోత్సాహాల మధ్య అట్టహాసంగా సామినేని ఉదయభాను జన్మదిన వేడుకలు



**పలు జిల్లాల నుంచి తరలివచ్చిన సామినేని అభిమానులు నేతలు కార్యకర్తలు**

**సామినేని నివాసం వద్ద కోలాహలం**

**అభిమానుల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు**

**జగ్గయ్యపేట ఆగస్టు 2 మనం న్యూస్:** ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు , మాజీ శాసనసభ్యులు మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం జగ్గయ్యపేటలోని ఆయన నివాసంలో అభిమానులు, జనసైనికులు, వీర మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా వేడుకలు నిర్వహించారు. జన్మదిన వేడుకలలో భాగంగా తొలిత సామినేని ఉదయభాను దంపతులు గోపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల నుండి జనసేన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, వీర మహిళలు, జనసైనికులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ అభిమాన నేత సామినేని ఉదయభాను కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదినాన్ని పురస్కరించుకుని పలు దేవాలయాల నుండి విచ్చేసిన వేద పండితులు, ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనాలు అందించి, ఉదయభాను ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అ ది రో హి ం చా ల ని ఆశీర్వదించారు. సామినేని ఉదయభాను వారి సతీమణి సామినేని విమలాభాను లను భారీ గజమాలలతో అభిమానులు నేతలు సత్కరిస్తూ తమ అభిమానాన్ని చా టు కు న్నా రు. అభిమానులు నినాదాల మధ్య సామినేని ఉదయభాను భారీ కేక్ కట్ చేశారు. డప్పుల మోతలు, డీజే సంగీతం, బాణాసంచా వెలుగులు, జన సైనికుల నినాదాలు, అభిమానుల హర్ష ధ్వానాలతో జగ్గయ్యపేట పట్టణం, సా మినేని ఉదయభాను నివాసం ఉండే ప్రాంతం లో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ వేడుకలను మరింత ఉత్సాహంగా నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన నేతలు ,కార్యకర్తలు భారీ వాహన మరియు కార్ల ర్యాలీతో పట్టణ వీధుల్లో ప్రదర్శనగా తరలివచ్చారు.జన్మదిన వేడుకల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించి వందలాది మందికి భోజనాన్ని అందించారు. పేదలకు నూతన దుస్తులను పంపిణీ చేసి సేవే లక్ష్యంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, జనసైనికులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి సామినేని జన్మదిన వేడుకలలో పాలుపంచుకున్నారు.











# పి.జి.ఆర్.ఎస్ టోల్ ఫ్రీ నంబర్ 1100

**టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి ఆర్జీల వివరాలు తెలుసుకోవచ్చు**

**గుంటూరు, ఆగస్టు 2 : (మనం న్యూస్ ప్రతినిధి):** పి.జి.ఆర్.ఎస్ టోల్ ఫ్రీ నంబర్ 1100 ఫోన్ చేసి ఆర్జీల వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు. మీ కోసం వెబ్ సైట్‌లో ప్రజలు తమ సమస్యలపై అర్జీలు సమర్పించవచ్చని అన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)ను ప్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల స్థాయిలోను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ప్రజలు నేరుగా సోమవారం నిర్వహిస్తున్న పి.జి.ఆర్.ఎస్ లో అర్జీలు సమర్పించవచ్చని లేదా మీ కోసం వెబ్ సైట్ ఖ్ఖుజూౌట్చరుఖ.ుఇఃజౌరి.జీ్ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) లో కూడా అర్జీలు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. పి.జి.ఆర్.ఎస్ కు ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 1100 ను వినియోగించుకొని, ఆర్జీల పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని సూచించారు.ల



# అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు



- తక్కువ ధరలకు సన్న బియ్యం పేదల కోసం ఎన్డీయే ప్రభుత్వ మరో సంక్షేమ అడుగు
- రేషన్ దుకాణాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరి..
- ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు పశ్చిమ ఆగస్టు 2 (మనం న్యూస్ ప్రతినిధి)**: ఆంధ్రప్రదేశ్ లో పేదల కోసం ఎన్డీయే ప్రభుత్వ తక్కువ ధరలకు సన్న బియ్యం అందిస్తూ,వారికి సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఆదివారం 25వ డివిజన్ చుట్టుగుంట రైతు బజార్లో రైతు బజార్లు, రైస్ మిల్లుల అవుట్లెట్ స్టోర్ల ద్వారా తక్కువ ధరలకు బియ్యం విక్రయాల కేంద్రాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన సన్న బియ్యం, స్టీమ్ బియ్యం అందుబాటు ధరల్లో అందించాలనే లక్ష్యంతో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని, రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులు మార్కెట్లో అధిక ధరలకు లభిస్తున్న బియ్యాన్ని తక్కువ ధరలకు కొనుగోలు చేసే అవకాశం కల్పించడం ఎన్డీయే ప్రభుత్వ ప్రజాహిత సంకల్పానికి నిదర్శనమన్నారు. మార్కెట్లో రూ.52 నుంచి రూ.58 వరకు విక్రయమవుతున్న సన్న బియ్యాన్ని రూ.50కే, రూ.62 వరకు ఉన్న స్టీమ్ బియ్యాన్ని రూ.52కే అందిస్తున్నామని తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఇది ఎంతో ఊరటనిస్తుందన్నారు. గతంలో కందిపప్పు ధరలు పెరిగిన సమయంలో కూడా రైతు బజార్ల ద్వారా రాయితీ ధరలకు కందిపప్పు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్డీయే ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, ప్రజల అవసరాలను గుర్తించి వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ బియ్యం విక్రయ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.చుట్టుగుంట రైతు బజార్లో పార్కింగ్ సమస్యలు, స్పీడ్ బ్రేకర్ అవసరం వంటి స్థానిక సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లామని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రైతు బజార్ను మరింత పారదర్శకంగా, ప్రజలకు అనుకూలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చెప్పారు.ప్రతి రేషన్ దుకాణంలో సీసీ కెమెరాలు.రేషన్ పంపిణీ వ్యవస్థలో పారదర్శకత పెంచేందుకు పశ్చిమ నియోజకవర్గంలోని ప్రతి రేషన్ దుకాణంలో సీసీ కెమెరాల ఏర్పాటు చేపట్టినట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఇప్పటికే రేషన్ డీలర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు, చాలా మంది కెమెరాల ఏర్పాటు ప్రారంభించినట్లు చెప్పారు. కొంతమంది డీలర్లు అదనపు సమయం కోరడంతో అవకాశం కల్పించామని, రాబోయే 10 రోజుల్లో అన్ని రేషన్ షాపుల్లో సీసీ కెమెరాల ఏర్పాటు పూర్తవుతుందని వెల్లడించారు.రేషన్ షాపుల్లో అక్రమాలకు తావులేకుండా పారదర్శక వ్యవస్థను తీసుకురావడమే మా లక్ష్యం. ప్రజలకు రావాల్సిన బియ్యం ప్రజలకే చేరాలి. ఇందుకు సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

### అక్రమాలకు పాల్పడితే లైసెన్సులు రద్దు

రేషన్ బియ్యం అక్రమ రవాణా, మాల్ ప్రాక్టీసుల పై ప్రభుత్వం అత్యంత సీరియస్గా ఉందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.ఫిర్యాదులు వచ్చిన వెంటనే అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారని, అక్రమాలకు పాల్పడిన వారిపై లైసెన్సులు రద్దు చేయడం, దుకాణాలను మూసివేయడం వంటి కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.కొంతమంది వ్యక్తుల పేర్లపై ఫిర్యాదులు అందాయని, వాటిపై ఇప్పటికే పోలీసు శాఖతో పాటు పౌర సరఫరాల శాఖ అధికారులు విచారణ చేపట్టారని చెప్పారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లు నిర్ధారణ అయితే వారి హోదా, ప్రభావం ఏమిటన్నది చూడకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రేషన్ బియ్యం అక్రమాల నిర్మూలనలో అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రమే కాకుండా ప్రజలు, డీలర్లు కూడా బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అందరూ సమన్వయంతో పనిచేస్తేనే అక్రమాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయగలమన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గాలం వెంకటేశ్వర్లు మరియు ఎంఆర్వో, డీఎస్ఓ, పౌర సరఫరాల శాఖ అధికారులు, రైతు బజార్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా పింగళి వెంకయ్య, బళ్ళారి రాఘవ జయంతి



**గుంటూరు, ఆగస్టు 2 : (మనం న్యూస్ ప్రతినిధి)**: భారత జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య, ప్రముఖ రంగస్థల కళాకారుడు బళ్ళారి రాఘవ జయంతి ఆదివారం ఘనంగా జరిగింది.కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఆసుతోష్ శ్రీవాస్తవ పింగళి వెంకయ్య, బళ్ళారి రాఘవ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశానికి విశిష్ట సేవలు అందించిన మహనీయులను వారి జయంతి సందర్భంగా స్మరించుకోవడం, వారు సమాజానికి చేసిన సేవలను గుర్తుచేసుకోవడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధుడు దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవం రోజున గర్వంగా ఎగురవేస్తున్న భారత జాతీయ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య భారతదేశానికి చిరస్మరణీయమైన సేవ చేసిన మహనీయులని కొనియాడారు. కళారంగంలో అసాధారణ ప్రతిభ కనబరిచిన బళ్ళారి రాఘవ నటనా వైభవం గొప్పదని చెప్పారు. క్రిమినల్ లాయర్ గాను ఆయన సేవలకు బ్రిటీష్ ప్రభుత్వ ప్రశంసలు కూడా పొందారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్టెప్ సి.ఇ. ఓ పి.వి. ఎన్. సత్యనారాయణ, కలెక్టరేట్ ఏ ఓ మల్లీశ్వరి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో అవసరం

- ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు పశ్చిమ ఆగస్టు 2 (మనం న్యూస్ ప్రతినిధి)**: నియోజకవర్గ పరిధిలోని 24వ డివిజన్ చుట్టుగుంట పోలేరమ్మ అమ్మవారి దేవస్థాన కల్యాణమండపంలో వికాస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా మెడికల్ క్యాంప్ కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పరిశీలించి, వైద్య సేవలు పొందుతున్న ప్రజలతో మమేకమయ్యారు. వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని, అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. శిబిరంలో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, నిపుణుల సేవలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండటం అత్యంత ముఖ్యమని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడంతో పాటు వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించేందుకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. సమాజ ఆరోగ్య పరిరక్షణ కోసం వికాస్ హాస్పిటల్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు. వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయడంలో ఆసుపత్రి యాజమాన్యం చూపుతున్న చొరవ ఇతర సంస్థలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు.ప్రజల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి కుటుంబానికి మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షులు తుమ్మల నాగేశ్వరరావు మరియు నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## అధికార పార్టీ నాయకుడు చెబితే సచివాలయ భవనాన్ని మారుస్తారా



**వీరులపాడు ఆగష్టు 2, మనం న్యూస్ :** ప్రజలు కట్టిన పన్నులతో నిర్మించిన సచివాలయ భవనాన్ని అధికార పార్టీ నాయకుడు ఆదేశాలతో అధికారులు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే సచివాలయ భవనాన్ని పంచాయతీ కార్యాలయానికి మార్చటం దుర్మార్గమైన చర్య అని ఆదివారం రోజున విలేకర్లు సమావేశంలో ఖిఖ్కి మండల పార్టీ కన్వీనర్ ఆవుల రమేష్ బాబు మాజీ జెడ్పిటిసి సభ్యులు కోటేరు ముత్తారెడ్డి పేర్కొన్నారు వీరు లపాడు మండలం పెద్దాపురం గ్రామంలో కొణతాల పల్లి గ్రామంలో సచివాలయ భవనాన్ని పంచాయతీ కార్యాలయానికి మార్చటానికి నిరసిస్తూ గ్రామ వార్డు సభ్యులతో కలిసి విలేకరుల సమావేశం ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొణతాలపల్లి గ్రామంలో 2020 సంవత్సరంలో ప్రజల అవసరాల దృష్ట్యా అందరి ఆమోద యోగ్యంతో 43 లక్షల రూపాయలతో సచివాలయ భవనాన్ని నిర్మించారు గ్రామాభివృద్ధిలో తన కుటుంబం కూడాఉండాలని గ్రామానికి చెందిన గుడిసె బ్రహ్మయ్య తనకున్న ఐదు సెంట్ల నివేశన స్థలాన్ని సచివాల భవనానికి తన కుటుంబ సభ్యులు సహకారంతో విరాళంగా అందించటం ఎంతో అభినందనీయమన్నారు అధికారుల పర్యవేక్షణలోనే సచివాలయ భవన నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని దీనికి సంబంధించి క్వాలిటీ అధికారులు సైతం భవన నిర్మాణం ఎటువంటి లోపాలు లేవని సర్టిఫికెట్ కూడా ఇవ్వటం జరిగింది అన్నారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొండ్రగుంట శ్రీనివాస్ కుమార్ మండల అధికారులకు హుకుం ారీచేసి తక్షణమే సచివాలయంలో ఉన్న సామాగ్రి మొత్తం పంచాయతీ కార్యాలయానికి మార్చాలని ఆదేశించటం జరిగిందన్నారు దీంతో అధికారులు మొత్తం సచివాలయంలో ఉన్న సామాగ్రిని ట్రాక్టర్ పై తరలించి ఎంతో ఇరుకుగా ఉండే చిన్న పంచాయతీ కార్యాలయంలో సచివాలయాన్ని ఏర్పాటు చేశారు ఉద్యోగులు సైతం కూర్చునేందుకు సరిపడా స్థలం లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న మండల అధికారులు సచివాలయ భవనాన్ని తరలించడానికి గల కారణాలను చెప్పేందుకు సైతం ముందుకు రాకపోవటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి అందరికీ ఆమోద యోగ్యమైన గతంలో ఉన్న సచివాలయ భవనాన్ని యధావిధిగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఐలూరి నర్సిరెడ్డి, జానకిరామ్ రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు

# కంచికచర్ల చెరువులో బాలుడు గల్లంతు

**కంచికచర్ల,అఆ2(మనం న్యూస్)**: కంచికచర్ల చెరువు కట్ట బజారుకు చెందిన వేముల లక్ష్మయ్య పుల్లమ్మల కుమారుడు వేముల నరసింహ ఎనిమిది సంవత్సరాలు శనివారం సాయంత్రం ఐదు గంటలకు ఇంటి నుండి బయటకు వెళ్ళినట్టు రాత్రి 7:30 సమయం వరకు ఇంటికి రాకపోవడంతో బాలుడు గురించి తల్లిదండ్రులు వెతికి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం ఈ విషయమై దర్యాప్తు ప్రారంభించిన పోలీసు వారికి ఆదివారం ఐదున్నర ఆరు గంటలకు స్థానిక చెరువులోని కంచలమ్మ గుడి ఎదురుగా ఓ గుంటలో బాలుడు మృతదేహం ఆచూకీ లభించింది శవాన్ని నందిగామ మార్చురీకి తరలించినట్లు తెలిసింది.



**బాలుడి కుటుంబానికి అండగా వైసీపీ పట్టణ అధ్యక్షుడు వేమ సురేష్ బాబు**

చెరువులో పడి బాలుడు మృతి చెందిన విషయం తెలుసుకున్న కంచికచర్ల వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు వేమా సురేష్ బాబు ఉదయం 6 గంటలకి బాలుడి తల్లిదండ్రులను కలిసి ఓదార్చి ధైర్యం చెప్పారు వారి కుటుంబానికి వైసిపి పార్టీ అండగా నిలుస్తుందని న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు.

## డ్వాక్రా గ్రూప్ లో నియంత్రనా లేని అగ్రిమెంట్ చార్జెస్

**వీరులపాడు ఆగష్టు 02, మనం న్యూస్** :వీరులపాడు మండలంలో జుజ్జూరు గ్రామం మేజర్ పంచాయితీ మధ్యతరగతి కుటుంబాలు చాలా ఉన్నాయి రోజువారి కూలీలు వ్యవసాయ కుటుంబాలు ఉన్నాయి డ్వాక్రా గ్రూపు రుణాలు నెలకి ఒకసారి కట్టుకునేయి కాబట్టి తక్కువ వడ్డీ వ్యవసాయ కుటుంబాలు మధ్యతరగతి కుటుంబాలకు రోజువారి కూలి కుటుంబాలకు ఈ డ్వాక్రా రుణం ఫస్ట్ టైం తీసుకున్న తర్వాత సెకండ్ టైం పార్ట్ టైం మరింత అమౌంట్ రెండు లక్షలు రెండు లక్షల నర తీసుకొని అప్పు చేసిన వారికి కట్టడానికి పిల్లల చదువుల నిమిత్తం లేదంటే పిల్లల ఫంక్షన్ లు చెయ్యాలి అంటే ఇవాల్టి రోజుల్లో ఈ డ్వాక్రా రుణాన్ని చాలా అవసరాలుగా వాడుకుంటున్నారు ఇటువంటి తరుణంలో ఈ బీద కుటుంబీకులు డ్వాక్రా రుణాలు అప్పు తీరిన తర్వాత మళ్లీ బ్యాంకులో రుణాలు తీసుకోవటానికి కోసం ఉన్న అభ్యర్థులతో మళ్లీ గ్రూప్ ని రన్ చేయడం కోసం మళ్లీ అమౌంట్ ఇప్పించడం కోసం అగ్రిమెంట్ చార్జెస్ డాక్యుమెంట్ చార్జెస్ ఇలా కొంత అమౌంట్స్ 1000 500 1500 2000 డిమాండ్ చేస్తూ తీసుకుంటున్నారు ఇలా వసూలు చేస్తున్న వారిపై పై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరుకుంటున్నారు

# అభివృద్ధికి అండగా నిలవాలి



**విజయవాడ, పశ్చిమ ఆగస్టు 2 (మనం న్యూస్)**: రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేందుకు విభేదాలు సృష్టించే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ పిలుపునిచ్చారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని 43వ డివిజన్ ఊర్మిళనగర్లో ఆదివారం నిర్వహించిన 40 రోజుల 'ఇంటింటి ప్రచార' కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధినే లక్ష్యంగా పనిచేస్తోందని గద్దె అనురాధ అన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన పోలవరం, అమరావతి వంటి ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగుతున్నాయని, 'సూపర్ సిక్స్' హామీలను దశలవారీగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. టీడీపీ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి బుద్ధా వెంకన్న మాట్లాడుతూ, 22 డివిజన్లలో 40 రోజుల పాటు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు ప్రజల సమస్యలను సేకరించి అధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు, అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వమే భరోసా అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకత్వంపై విమర్శలు చేశారు. డివిజన్ టీడీపీ అధ్యక్షుడు మోరబోయిన రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలి

**విజయవాడ, ఇంద్రకీలాద్రి ఆగస్టు 2 (మనం న్యూస్)**: ఇంద్రకీలాద్రిపై భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సేవలను నిరంతరం పర్యవేక్షించాలని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ సీనా నాయక్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆలయ ఘాట్రోడ్డు, కేశఖండనశాల, కృష్ణానది స్నానఘట్టాలు, సేవా కేంద్రాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.చేతిలో వైర్లెస్ సెట్తో స్వయంగా ఘాట్రోడ్డులో నడుస్తూ భక్తుల రద్దీని పరిశీలించిన ఈఓ, క్యూ లైన్లు సజావుగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. కృష్ణానది స్నానఘట్టాల వద్ద భక్తుల పవిత్ర స్నానాల ఏర్పాట్లు, భద్రతా ప్రమాణాలను పరిశీలించి అవసరమైన జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు.కేశఖండనశాల (కళ్యాణకట్ట)లో తలనీలాలు సమర్పించే హాల్, స్నానపు గదులు, మరుగుదొడ్లలో పారిశుధ్య నిర్వహణను తనిఖీ చేశారు. తలనీలాలు సమర్పించిన భక్తులతో నేరుగా మాట్లాడి అక్కడ అందుతున్న సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. పరిశుభ్రతలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం టికెట్ కౌంటర్లు, మొబైల్ డిపాజిట్ కేంద్రాలు, చెప్పుల స్టాండ్లు, లగేజీ కౌంటర్లు, భద్రతా స్కానింగ్ పాయింట్ల పనితీరును పరిశీలించారు. భక్తులకు వేగంగా సేవలు అందేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఆలయానికి వచ్చే భక్తుల రద్దీని సమర్థంగా నియంత్రించి, ఘాట్రోడ్డు నుంచి దర్శనం వరకు అన్ని ప్రాంతాల్లో సేవలు నిరంతరం పర్యవేక్షించాలని కోర్ సిబ్బందికి ఈఓ సీనా నాయక్ ఆదేశాలు జారీ చేశారు. భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే దేవస్థానం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.





## ఘనంగా దుగ్గిదేవి గోపికృష్ణా కుమార్తె రోషిణి పుట్టినరోజు వేడుకలు



**చిన్నారిని ఆశీర్వదించిన పులువురు ప్రముఖులు**

**నందిగామ,ఆగష్టు,2(మనం న్యూస్)**: నందిగామ పట్టణ శివారు అనాసాగరానికి చెందిన దుగ్గిదేవి గోపి కృష్ణ కుమార్తె రోషిణి పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్యంగా కూటమి నాయకులు, జర్నలిస్ట్ సంఘ నాయకులు వేడుకలకు హాజరై చిన్నారి రోషిణికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆమె ఆయురోగ్యాలతో, ఉన్నత భవిష్యత్తుతో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరు రామకృష్ణ (రాము), సెక్రటరీ కాసర్ల లక్ష్మినారాయణ, శ్రీనివాస చారి, ఇంటిమల ఆనంద్, చాకిరి శ్రీను, దామల రవి, తాటి శివకృష్ణ, ఏస్. భాషా, ఆకుల వెంకట్, జర్నలిస్ట్ సంఘ జాతీయ నాయకులు పఠాన్ మీరాహుస్సేన్ ఖాన్, అన్నవరపు చంద్రశేఖర్, ముస్తాఫా తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు శుకాంక్షలు తెలిపారు.



## నవజాత శిశువు అక్రమ కొనుగోలు కేసు భగ్నం చేసిన పోలీసులు



**విజయవాడ, సెంట్రల్ ఆగస్టు 2 (మనం న్యూస్)**: మూడు రోజుల వయస్సున్న నవజాత ఆడ శిశువును అక్రమంగా కొనుగోలు చేసిన కేసును ఎన్టీఆర్ జిల్లా పోలీసులు ఛేదించారు. ఈ వ్యవహారంలో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి నవజాత శిశువుతో పాటు మూడు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. మానవ అక్రమ రవాణా, శిశువుల కొనుగోలు-అమ్మకాలకు సంబంధించిన చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు ఐపీఎస్కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఆదివారం విజయవాడ కృష్ణలంక రాజీవ్ గాంధీ పార్కు సమీపంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవజాత శిశువుతో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించగా శిశువును అక్రమంగా కొనుగోలు చేసిన విషయం వెలుగులోకి వచ్చింది.దర్యాప్తులో ప్రకాశం జిల్లా పోలవరం గ్రామానికి చెందిన కొనతం వెంకట కృష్ణారెడ్డి (33), ఆయన భార్య కొనతం శివపార్వతి (27)కు సంతానం లేకపోవడంతో పలు ఐవీఎఫ్ కేంద్రాలను ఆశ్రయించినట్లు తెలిసింది. అనంతరం ఢిల్లీలోని ఓ ఐవీఎఫ్ కేంద్రంలో పనిచేసే మహిళతో పరిచయం ఏర్పడి, డబ్బులకు నవజాత శిశువును ఇప్పిస్తామని నమ్మించడంతో విడతల వారీగా రూ.6.59 లక్షలు చెల్లించినట్లు పోలీసులు వెల్లడించారు. మూడు రోజుల క్రితం ఢిల్లీకి వెళ్లిన దంపతులు అక్కడ నవజాత ఆడ శిశువును తీసుకుని, ఆ మహిళ భర్త సయ్యద్ ఆలం (34), బిహార్ రాష్ట్రం గయా జిల్లాకు చెందిన వ్యక్తితో కలిసి ప్రకాశం జిల్లాకు బయలుదేరారు. ఈ క్రమంలో విజయవాడకు చేరుకున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల విచారణలో ఐవీఎఫ్ కేంద్రంలో పనిచేసే మహిళ అక్రమంగా శిశువుల కొనుగోలు-అమ్మకాల ద్వారా డబ్బు సంపాదించేందుకు ఈ వ్యవహారం నడిపినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిపారు. ఆమె భర్త సయ్యద్ ఆలం మధ్యవర్తిగా వ్యవహరించినట్లు వెల్లడించారు.అడ్మిన్ డీసీపీ కె.జి.వి. సరిత పర్యవేక్షణలో, టాస్క్ఫోర్స్ ఏడీసీపీ కె. లతాకుమారి, సౌత్ ఏసీపీ మానస ఆధ్వర్యంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వాసవి బృందం ఈ ఆపరేషన్ను నిర్వహించింది.శిశువును సురక్షితంగా రక్షించి సంబంధిత అధికారుల సంరక్షణకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో మరెవరైనా ప్రమేయం ఉందా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. పిల్లలను దత్తత తీసుకోవాలనుకునే వారు తప్పనిసరిగా ప్రభుత్వ గుర్తింపు పొందిన చట్టబద్ధమైన విధానాలనే అనుసరించాలని, అక్రమంగా శిశువుల కొనుగోలు-అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# పెద్దవరంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**నందిగామ, ఆగస్టు2(మనం న్యూస్)ః** నందిగామ మండలం పెద్దవరం గ్రామంలో మోటార్ వెహికల్ డ్రైవర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్-సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సుమారు 200 మంది వినియోగించుకున్నారు. శిబిరంలో నందిగామ ఎన్ఆర్ఎం వైద్యుడు డా. మాదిరాజు హరికృష్ణ సాధారణ వైద్య సేవలు, విజయవాడ వాసన్ ఐ కేర్కు చెందిన డా. పల్లవి నేత్ర వైద్య సేవలను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కె. గోపాల్, జిల్లా కమిటీ సభ్యులు ఎం. తిరుమల, షేక్ హుస్సేన్, ఎస్ఎఫ్ఐ నాయకులు, యూనియన్ ప్రతినిధులు, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కేవెల్ ట్రస్ట్ చైర్మన్ కుంచం లక్ష్మీనారాయణ, విజయలక్ష్మి దంపతులు శిబిరానికి సహకారం అందించారు.

# భవానిపురం రైతు బజారులో చౌక ధరకు బియ్యం విక్రయం ప్రారంభం



**విజయవాడ, పశ్చిమ ఆగస్టు 2 (మనం న్యూస్)ః** బహిరంగ మార్కెట్లో పెరుగుతున్న బియ్యం ధరలను నియంత్రించి సామాన్యులకు నాణ్యమైన బియ్యాన్ని అందుబాటు ధరలో అందించేందుకు కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా భవానిపురం రైతు బజారులో ఆదివారం బియ్యం విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. పశ్చిమ తహసీల్దార్ షేక్ ఇస్మాయిల్, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 130 రైతు బజార్లలో 500 రైస్ మిల్లర్ల సహకారంతో ప్రత్యేక కౌంటర్ల ద్వారా నాణ్యమైన బియ్యాన్ని తక్కువ ధరకే ప్రజలకు అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. పౌర సరఫరాల శాఖ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సమన్వయంతో ఈ కార్యక్రమం అమలవుతోందని తెలిపారు. బహిరంగ మార్కెట్లో బియ్యం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో సామాన్యులు, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. రైతు బజార్ల ద్వారా నాణ్యమైన బియ్యాన్ని అందుబాటు ధరలకు అందించడం వల్ల వినియోగదారులకు మేలు జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పి. శ్రీనివాస్, వీఆర్వో మల్లికార్జునరావు, ఎస్టేట్ ఆఫీసర్ కరుణాకర్, మాజీ కార్పొరేటర్, క్లస్టర్ ఇన్చార్జి యేదుపాటి రామయ్య, 42వ డివిజన్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పచ్చవ మల్లికార్జునరావు, కూటమి నాయకులు బ్రహ్మారెడ్డి, బోయపాటి శ్రీనివాసరావు, బొల్లిగర్ల వెంకట్రావు యాదవ్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీపై సీబీఐ విచారణ కోరిన వైకాపా



**విజయవాడ, సెంట్రల్ ఆగస్టు 2 (మనం న్యూస్):** డీఎస్సీ-2025లో జరిగినట్లు ఆరోపిస్తున్న అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని భీమానవారిపేటలో ఆదివారం నిర్వహించిన 'జెన్ జి వార్' సమావేశంలో మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షుడు దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పాల్గొని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, డీఎస్సీ-2025 నిర్వహణలో ప్రశ్నాపత్రాల లీకేజీలు, అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర సీబీఐ విచారణ జరిపించాలని, బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన 'సూపర్ సిక్స్' హామీల్లో భాగంగా నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల భృతి ఇస్తామని చెప్పి అమలు చేయలేదని విమర్శించారు.జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించిన దుర్గయ్యకు డీఎస్సీలో ఉద్యోగం రాకపోవడం అన్యాయమన్నారు. క్రీడా కోటాలో అర్హులను విస్మరించి, కేవలం పాల్గొన్న ధ్రువపత్రాలు ఉన్న వారికి ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు.మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ, స్పోర్ట్స్ కోటా నిబంధనల్లో మార్పులు చేసి అక్రమాలకు అవకాశం కల్పించారని విమర్శించారు. టీచర్ పోస్టుల భర్తీలో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ దీనిపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కోరారు.మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, విద్యాదీవెన, వసతిదీవెన పథకాల కింద పెండింగ్లో ఉన్న రూ.9,500 కోట్ల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సమావేశంలో విద్యార్థులు, యువకులకు డీఎస్సీ అక్రమాలు, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలకు సంబంధించిన వివరాలను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కొందరు విద్యార్థులు తమ సమస్యలను సమావేశంలో ప్రస్తావించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా, షేక్ ఆసిఫ్, పానుగంటి చైతన్య, కొరివి చైతన్యవర, పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యాపిల్ డెంటల్ కేర్ హాస్పిటల్ ప్రారంభోత్సవం





**గుంటూరు నగరంలో ఆగస్టు 2 (మనం న్యూస్ ప్రతినిధి)** ఆదివారం ఉదయం స్థానిక కొరిటిపాడు మెయిన్ రోడ్డు చంద్ర మెస్ దగ్గర యాపిల్ డెంటల్ కేర్ నూతన హాస్పటల్ ఘనంగా ప్రారంభించడమైనది ఈ సందర్భంగా యాపిల్ డెంటల్ కేర్ హాస్పటల్ నిర్వాహకులు డాక్టర్ తోట హను, (ఎం డి ఎస్) మణిపాల్, డాక్టర్ తోట ప్రగతి, (బి డి ఎస్) కాస్మెటిక్ సర్జన్ మాట్లాడుతూ. ఓల్ క్లబ్ రోడ్ నందు మెయిన్ బ్రాంచ్ విజయవంతంగా నడుపుతున్నామని మరియు ఇప్పుడు సెకండ్ బ్రాంచ్ నూతనంగా ఈరోజు ప్రారంభించడం జరిగినది అదేవిధంగా మావద్ద ఇ. హెచ్ ఎస్, ఆరోగ్య భద్రత, ఇ.ఎస్.ఐ, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్, ఎక్స్చేంజ్ శాఖ ఎంప్లాయిస్, ఈ స్కీమ్స్ అన్ని వారికి మా మొదటి బ్రాంచ్ లో అందజేయడం జరుగుతున్నది అదే విధంగా ఈరోజు ప్రారంభించిన రెండవ బ్రాంచ్ లో కూడా ఈ స్కీమ్స్ అందరికీ అందజేయడం జరుగుతుందని తెలిపారు, మావద్ద వచ్చిన రోగులకు బయటికి ఎక్కడికి వెళ్లకుండా డిజిటల్ ఎక్సరే మా వద్ద అందుబాటులో ఉన్నది మరియు ఇన్ ట్రావెల్ స్కానర్ ద్వారా దంతముల కొలతలు త్రీడీ టెక్నాలజీ ద్వారా అందుబాటులోకి తీసుకొని వస్తున్నాము షుగర్ పేషంట్లకు హీలింగ్ సమస్యలు లేకుండా టెట్ బాటిల్ డయ లేజర్ నీ అందుబాటులోకి తీసుకొని రావడం జరుగుతుందని తెలిపారు,దంత వైద్యంలో అనేక సంవత్సరాల అనుభవం ఉన్న తాము అత్యాధునికమైన పరికరాలు, మిషనరీ,సాంకేతిక వనరులతో ప్రారంభించామని చెప్పారు.దంతాల మధ్య గ్యాప్,ఎగుడు దిగుడు దంతాలను సరి చేయటం,పుచ్చిపోయిన అరిగిపోయిన దంతాలను లేజర్ చికిత్స ద్వారా కొత్త దంతాల అమరిక, పుచ్చిపోయిన దంతములకు మూడు భాగాలుగా రూట్ కెనాల్ చేసి అత్యాధునికమైన క్యాప్ లను అమర్చుతామని తెలిపారు తదితర అన్ని రకాల దంత సంబంధ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చామని స్థానిక ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## అమ్మవారికి రూ.3 లక్షల విలువైన

# బంగారు నత్తు బొల్లా కానుక



**విజయవాడ ఇంద్రకీలాద్రి ఆగస్టు 2( మనం న్యూస్)ః** శ్రీ అమ్మవారిపై ఉన్న భక్తిని చాటుతూ విజయనగరం పట్టణానికి చెందిన ఓ దంపతులు విలువైన బంగారు ఆభరణాన్ని ఆలయానికి విరాళంగా అందజేశారు. గాజులరేగ ప్రాంతానికి చెందిన కే. సత్యనారాయణ, అప్పాయమ్మ దంపతులు సుమారు రూ.3 లక్షల విలువ చేసే బంగారు బొట్టు నత్తు బొల్లాను ఆదివారం దేవస్థానానికి సమర్పించారు.దాదాపు 19 గ్రాముల 500 మిల్లీగ్రాముల బరువున్న ఈ బంగారు నత్తు బొల్లాను అమ్మవారి అలంకరణ కోసం భక్తిశ్రద్ధలతో సమర్పించినట్లు దాతలు తెలిపారు. ఆలయానికి చేరుకున్న వారు ఆలయ పర్యవేక్షకులు నాగేశ్వరరావును కలిసి ఆభరణాన్ని అధికారికంగా విరాళంగా అందజేశారు.ఆలయ అధికారులు దేవస్థానం నిబంధనల మేరకు బంగారు ఆభరణాన్ని స్వీకరించి సంబంధిత రికార్డుల్లో నమోదు చేశారు. అమ్మవారిపై ఉన్న విశ్వాసంతో భక్తులు బంగారం, వెండి ఆభరణాలు, నగదు రూపంలో కానుకలు సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతోందని పేర్కొన్నారు. దాతల సేవాభావాన్ని అభినందించిన ఆలయ అధికారులు, అమ్మవారి ఆశీస్సులు వారికి, వారి కుటుంబ సభ్యులకు ఉండాలని ఆకాంక్షించారు.



# జోనల్ విభజనకు ముందే లైబ్రేరియన్ల ప్రమోషన్లు పూర్తి చేయాలి

**▸▸ మాజీ గ్రంథాలయ ఉద్యోగ సంఘ నాయకుడు కళ్లేపల్లి మధుసూధనరాజు**

**గాంధీనగర్ ఆగస్టు 2 మనం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖలో ఐదేళ్లుగా పెండింగ్లో ఉన్న లైబ్రేరియన్ల ప్రమోషన్లను జోనల్ విభజనకు ముందే పూర్తి చేయాలని మాజీ గ్రంథాలయ ఉద్యోగ సంఘ నాయకుడు కళ్లేపల్లి మధుసూధనరాజు ప్రభుత్వాన్ని కోరారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా సీనియర్ ఉద్యోగులకు తీరని అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, 2021లో తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఇద్దరు అడహాక్ లైబ్రేరియన్లు హైకోర్టును ఆశ్రయించడంతో గ్రేడ్-1 లైబ్రేరియన్ పోస్టుల భర్తీపై స్టే విధించబడిందన్నారు. అప్పటి నుంచి ప్రమోషన్లు నిలిచిపోవడంతో 30 నుంచి 35 ఏళ్ల పాటు సేవలందించిన పలువురు ఉద్యోగులు ఒక్క పదోన్నతి కూడా పొందకుండానే పదవీ విరమణ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాలంలో సుమారు 30 మంది గ్రేడ్-1, గ్రేడ్-2, గ్రేడ్-3 లైబ్రేరియన్లు ప్రమోషన్లు లేకుండానే రిటైర్ అయ్యారని తెలిపారు. ప్రస్తుతం ప్రెసిడెన్షియల్ ఆర్డర్స్ ప్రకారం జోనల్ విభజన ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో, ముందుగా ప్రస్తుత సీనియారిటీ ఆధారంగా గ్రేడ్-1 పోస్టులను భర్తీ చేస్తే చైన్ సిస్టమ్ ద్వారా మరో 40 నుంచి 50 మంది ఉద్యోగులకు పదోన్నతులు లభిస్తాయని చెప్పారు. కోర్టు తుది తీర్పునకు లోబడి అయినా వెంటనే ప్రమోషన్లు మంజూరు చేసి అర్హులైన ఉద్యోగులకు న్యాయం చేయాలని డైరెక్టర్ను కళ్లేపల్లి మధుసూధనరాజు కోరారు.

# ఆలయంలో ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ పై పోలీసులకు ఫిర్యాదు

**విజయవాడ, ఇంద్రకీలాద్రి ఆగస్టు 2: (మనం న్యూస్)ః** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారి దేవస్థానంలో ఆక్షేపణీయంగా ఇన్స్టాగ్రామ్ రీల్ చిత్రీకరించిన ఘటనపై దేవస్థానం యంత్రాంగం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆలయ పవిత్రత, ఆచారాలు, సంప్రదాయాలకు భంగం కలిగించే చర్యలను సహించబోమని దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) వి.కె. శీనా నాయక్ స్పష్టం చేశారు.దేవస్థానం మహామండపం ఏడో అంతస్తు రాజగోపురం వద్ద ఓ యువతి డ్యాన్స్ చేస్తూ చిత్రీకరించిన ఇన్స్టాగ్రామ్ రీల్ సామాజిక మాధ్యమాలు, పలు వార్తా ఛానళ్లలో ప్రసారమైన విషయం అధికారుల దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఈ చర్య దేవాదాయ శాఖ నిబంధనలకు, ఆలయ పవిత్రతకు విరుద్ధమని పేర్కొన్నారు.ప్రాథమిక విచారణలో గుంటూరు భవానిమెగా పటేల్ అనే ఇన్స్టాగ్రామ్ ఖాతా ద్వారా జూలై 30న మధ్యాహ్నం 1.45 గంటల నుంచి 1.47 గంటల మధ్య ఈ వీడియో చిత్రీకరించినట్లు గుర్తించినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై ఈవో ఆదేశాల మేరకు దేవస్థానం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ అధికారి ఆదివారం విజయవాడ వన్టౌన్ పోలీస్స్టేషన్లో అధికారికంగా ఫిర్యాదు చేశారు.వీడియోను పూర్తిస్థాయిలో పరిశీలించి, సంబంధిత యువతిని గుర్తించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు ఈవో తెలిపారు. కొందరి నిర్లక్ష్యపూరిత చర్యల వల్ల ఆలయ విశిష్టత దెబ్బతింటోందని, భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. ఆలయ పవిత్రత, సంప్రదాయాలను పరిరక్షించేందుకు దేవస్థానం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని ఈవో శీనా నాయక్ స్పష్టం చేశారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో రూ.1.50 లక్షల సాయం




**ఉయ్యూరు, ఆగస్టు 2 (మనం న్యూస్):** ఉయ్యూరులోని వెలగపూడి రామకృష్ణ మెమోరియల్ హైస్కూల్ 1990-91 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల పంచమ సమ్మేళనం ఆదివారం ఉత్సాహంగా జరిగింది. పదో తరగతి పూర్తి చేసి 35 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తమ పాఠశాల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆప్యాయంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా తమ బ్యాచ్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ సహ విద్యార్థి కుటుంబానికి అండగా నిలిచేందుకు అందరూ కలిసి రూ.1.50 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. తమ బ్యాచ్లో ఎవరికైనా కష్టసమయంలో అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, అవసరమైన వారికి భవిష్యత్తులోనూ సహాయం కొనసాగిస్తామని సభ్యులు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించిన సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు చదువుకున్న రోజుల మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. ఆటలు, పాటలు, సరదా కార్యక్రమాలతో ఉత్సాహంగా గడిపారు. పరస్పర ఆత్మీయతను మరింత బలోపేతం చేసుకుంటూ ఇలాంటి సమ్మేళనాలను భవిష్యత్తులోనూ కొనసాగించాలని నిర్ణయించారు. కార్యక్రమంలో సురేంద్ర, హుసేన్, సుధీర్, సుమన్, కృష్ణప్రియ, గీత, కవితతో పాటు పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# చోరీ కేసును ఛేదించిన కాకుమాను పోలీసులు

- **నేరస్థులు ఎంత తెలివిగా వ్యవహరించినా చట్టం నుంచి తప్పించుకోలేరు**
- **సౌత్ జోన్ డీఎస్పీ జి.పూర్ణచంద్రరావు**



**గుంటూరు ఆగస్టు 2 (మనం న్యూస్ ప్రతినిధి):** కాకుమాను మండలం పాండ్రపాడు గ్రామంలో మృతి చెందిన వృద్ధురాలి ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలు చోరీకి గురైన కేసును కాకుమాను పోలీసులు చాకచక్యంగా ఛేదించి నిందితురాలిని అరెస్ట్ చేసి, సుమారు రూ.6 లక్షల విలువైన 52 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.కేసు నెం. 53/2026, సెక్షన్ 315 ఆ్రూఖి ప్రకారం నమోదైన ఈ కేసు వివరాలను సౌత్ జోన్ డీఎస్పీ జి. పూర్ణచంద్రరావు వెల్లడించారు. పెదనందిపాడు మండలం రావిపాడు గ్రామానికి చెందిన సుబ్బాయ్యమ్మ (75) అనారోగ్యంతో మృతి చెందగా, అంత్యక్రియల సమయంలో ఆమె ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలు కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,ఐపీఎస్ ఆదేశాల మేరకు కాకుమాను పోలీసులు కేసు నమోదు చేసి,శాస్త్రీయ ఆధారాలు ,సాంకేతిక పరిజ్ఞానం,స్థానిక సమాచారాన్ని వినియోగించి వేగంగా దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో పాండ్రపాడుకు చెందిన దేవిరెడ్డి నాంచారమ్మ (45) ఈ చోరీకి పాల్పడినట్లు గుర్తించి, ఏటుకూరు బైపాస్ వద్ద అదుపులోకి తీసుకుని, ఆమె వద్ద నుంచి 52 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ జి. పూర్ణచంద్రరావు మాట్లాడుతూ, 'మరణించిన కుటుంబాల విషాదాన్ని ఆసరాగా చేసుకుని నేరాలకు పాల్పడే వారిపై పోలీసులు ఏమాత్రం ఉపేక్ష చూపరు. నేరం చేసిన వారు ఎంతకాలమైనా చట్టం నుంచి తప్పించుకోలేరు.ప్రజలు అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలి. ప్రజల ఆస్తుల రక్షణకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అప్రమత్తంగా పనిచేస్తుంది' అని తెలిపారు.ఈ కేసును సమర్థవంతంగా ఛేదించిన ప్రత్తిపాడు సీఐ పి. సుబ్బారావు,ఎస్ఐ జి. హరికృష్ణతో పాటు దర్యాప్తులో పాల్గొన్న పోలీసు సిబ్బందిని గుంటూరు జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్, ఐపీఎస్ అభినందించినట్లు డీఎస్పీ వెల్లడించారు.

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం నిర్వహిస్తాం

- **జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



**మచిలీపట్నం: ఆగస్టు 02,(మనం న్యూస్):** నేడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక- కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చున్నారు. మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చున్నారు. అలాగే అర్జీదారులు ఝ్ఖ్ఝజూ్టచ్రఝ్.్ర్ఞఃజౌ౦.జీ్ఖ వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ లు కూడా యధా విధంగా జరుగుతాయి. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినది గా కలెక్టర్ కోరారు.

# నేరాలకు స్వస్తి పలికి చట్టబద్ధమైన జీవనం సాగించాలని రౌడీ షీటర్లకు గుంటూరు పోలీసుల కౌన్సిలింగ్



**గుంటూరు ఆగస్టు 2 (మనం న్యూస్ ప్రతినిధి):** గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఆదివారం అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లు,నేరచరిత్ర కలిగిన వ్యక్తులు,చెడు నడత కలిగిన వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ, గతాన్ని పక్కనబెట్టి చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించాలని సూచించారు. ఎలాంటి నేరాలకు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా సమాజంలో మంచి పేరు తెచ్చుకునే విధంగా ప్రవర్తించాలని హితవు పలికారు.ప్రజల ప్రశాంతతకు, శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడినట్లయితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీ షీటర్లు, నేరప్రవృత్తి కలిగిన వ్యక్తుల కదలికలపై జిల్లా పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ నేరాల నియంత్రణకు గుంటూరు జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తున్నారని, శాంతియుత సమాజ నిర్మాణానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని అధికారులు పేర్కొన్నారు.అవసరమైతే దీనిని మరింత పత్రికా శైలిలో లేదా మీడియా విడుదలకు అనుగుణంగా కూడా మార్చి ఇవ్వగలను.

# రాష్ట్రాభివృద్ధికి కేంద్రం పూర్తి సహకారం



**విజయవాడ, తూర్పు ఆగస్టు 2 (మనం న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అన్ని విధాలా సహకారం అందిస్తోందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ బాజీ అన్నారు. రాష్ట్రానికి భారీగా నిధులు, జాతీయ ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అభివృద్ధికి బలమైన పునాది వేస్తోందని పేర్కొన్నారు.ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర విభజన అనంతరం పోలవరం జాతీయ ప్రాజెక్టు పూర్తి కోసం కేంద్రం భారీగా నిధులు విడుదల చేస్తోందని తెలిపారు. అమరావతి రాజధాని అభివృద్ధికి కూడా కేంద్రం ఆర్థిక సహకారం అందిస్తోందని చెప్పారు. రహదారులు, రైల్వేలు, పోర్టులు, విమానాశ్రయాలు, పారిశ్రామిక కారిడార్లు, విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి వంటి అన్ని రంగాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. జాతీయ రహదారుల విస్తరణ, రైల్వే ప్రాజెక్టుల వేగవంతం, విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి కేంద్ర సహకారం రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతున్నాయని వివరించారు.

# ఆశావర్కర్లసమస్యలపై రాష్ట్రవ్యాప్తఉద్యమం

- **ఏఐటీయూసీరాష్ట్రప్రధాన కార్యదర్శి ఎస్ . వెంకటసుబ్బయ్యపిలుపు**




**గుంటూరు ఆగస్టు 2 (మనం న్యూస్ ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లను నిర్లక్ష్యం చేస్తూ వారి చేత వెట్టిచాకిరి చేయిస్తూ కనీస వేతనాలు అమలు చేయకుండా అన్యాయంగా వ్యవహరిస్తున్నదని ఏఐటీయూసీరాష్ట్రప్రధాన కార్యదర్శి ఎస్. వెంకటసుబ్బయ్య మండిపడ్డారు. ఈరోజు ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశం గుంటూరు, కొత్తపేట,మల్లయ్యలింగంభవన్ నందు యూనియన్ రాష్ట్రఅధ్యక్షురాలు ఎల్ .శాంతిఅధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ సీనియర్ నాయకులు వెలుగూరిరాధాకృష్ణమూర్తి ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎస్. వెంకటసుబ్బయ్య సిపిఐగుంటూరుజిల్లా కార్యదర్శికోటమాల్యాద్రి. గుంటూరుజిల్లాఅధ్యక్షులు రావులఅంజిబాబు.హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్. వెంకటసుబ్బయ్య, మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు ఎన్నో ఏళ్లుగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నప్పటికీ వారికి కనీస వేతనాలు అమలు చేయడం లేదని ఆశా కార్యకర్తలకు పిఎఫ్ ఈఎస్ఐ లాంటి సామాజిక భద్రత సౌకర్యాలు లేవని ఆశా వర్కర్స్ కు అధిక యాపులు పెట్టి వారి చేత వెట్టిచాకిరి చేస్తున్నారని. గత ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఆశా వర్కర్లకు అధికారంలోకి వస్తే వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని.కానీ ఇంతవరకు వారి సమస్యలు వినడానికి కూడా ఇష్టపడడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యక్షులుగా. వేదవతి, చందా మర్రె,సహాయ కార్యదర్శులు గా.రత్న,కె. కల్పన, కుమారి జిల్లాల నుంచి ఐదు మందిచొప్పున ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షులు జి వేణుగోపాల్ మాట్లాడుతూ ఆగస్టు 10వ తేదీ కేంద్ర కార్మిక సంఘాలు రైతు సంఘాల ఆధ్వర్యంలో కార్మిక రైతు ప్రజా సమస్యల పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయాల వద్ద జరుగు ఆందోళన కార్యక్రమాన్ని,ఆగస్టు 18వ తేదీ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఏఐటిసి అనుబంధ రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కనీస వేతనం 26వేలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న ఆందోళన కార్యక్రమంలో రాష్ట్రంలోని ఆశా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్ శాంతి నాయకురాలు చాముండేశ్వరి వేదవతి కల్పన మరియమ్మ రత్నమ్మ హేమ అమ్ములు శాంతమ్మ మొదలగు నాయకురాలు పాల్గొనడం జరిగింది.